# కలహమును జయించడం

తన అనుచరులందరు ఏకమైయుండాలని ప్రభువైన యేసు ప్రార్థించారు (యోహాను. 17:20, 21). క్రైస్తవులందరు "ఏకమనస్సు ఏక తాత్పర్యము" గలవారైయుండాలని పౌలు వారిని కోరాడు (1 కొరింథీ. 1:10). "విరోధములు," "కలహములు" "ఆగ్రహము," "వివాదములు," "విమతములు," "విభజనలు" అనేవి శరీర కార్యాల్లో చేర్చబడినవై, క్రైస్తవులు దేవుని రాజ్యానికి హక్కు దారులు కాకుండేలా చేస్తాయి (గలతీ. 5: 19–21). ఇలాటి విన్నపాలు, హెచ్చరికలు ఎన్ని ఉన్నా, నేటి స్థానిక సంఘంలో కలహము సమస్యగానే మిగిలిపోయింది.

వాస్తవానికి, కలహమనేది యితర అనేక సమస్యలతో మిళితమైయుంటుంది. ఉదాహరణకు, సువార్తికునికి పెద్దలకు మధ్య ఉండే వ్యత్యాసాలు, అనంగీకారాలు, – వసతులనుగూర్చి లేదా మిషన్ వర్క్‌నుగూర్చి, మరియు సిద్ధాంతపరమైన సంఘర్షణలు కలహముల రూపం దాల్చవచ్చు. సంఘ నాయకుడు ఏమి చేయడానికి సిద్ధపడినా, అతడు విజయవంతంగా సంఘాన్ని నడిపించగోరితే, సంఘము కలహమనే సమస్యను అధిగమించేలా అతడు సహాయపడాలి. దాన్ని సాధించడానికి గాను, ఈ క్రింది ప్రశ్నలకు అతడు సమాధానాన్ని ఎరిగినవాడై యుండాలి.

## కలహమంటే ఏమి?

కలహమనగానే మనం అభిప్రాయ భేదం అనిగాని, "సంఘర్షణ" అనిగాని మన భావంకాదు. ఎందువలన? ఎందుకంటే, ఎల్లప్పుడూ అభిప్రాయ భేదాలుండే వీలుంది, ఆ భావంతో సంఘంలో సంఘర్షణ ఉండవచ్చు. జనులు వేరైయున్నంత మాత్రానే సమస్యలు కలుగుతాయనేది వాస్తవం కాదు. ఒక సందర్భంలో పౌలు బర్నబాలు తీవ్రమైన భిన్నాభిప్రాయం కలిగి యున్నారు, అయితే వారి సంఘర్షణ సంఘాన్ని బాధించలేదు. సమస్యలు కలిగించేది మనుష్యుల్లో ఉండే వ్యత్యాసాలు కాదు, వారి వ్యత్యాసాలను బట్టి జనులు ఏమి చేస్తారో అవే సమస్యలను కలిగిస్తాయి.

ఒక ఇంగ్లీషు నిఘంటువు "కలహము"[1] అనే దాన్ని తగవులాడుకొని, యుద్ధము చేయు; లేక "తగవు," "యుద్ధము" అని నిర్వచించింది. "చేదైన" లేక దుఃఖకరమైన, కొన్నిసార్లు ఆగ్రహముతో కూడిన సంఘర్షణ లేక విమతము (పొందికలేమి) లేక తగవులాడు కార్యము:

యుద్ధము, పోరాటము – దానికి  పొందికలేమి అనేది పర్యాయ పదంగాను, "సమాధానము, పొందిక కలిగియుండు" అనేవి వ్యతిరేక పదాలుగాను మరొక దానిలో యివ్వబడ్డాయి.[2] గలతీ. 5:20లో గ్రీకు పదం RSV, NRSV, మరియు NASBలో "కలహమని" తర్జుమా చేయబడింది. అదే కొన్ని సార్లు కలహమని, మరికొన్ని సార్లు విరోధ భావమని, తగవు అని, "పోరాటమని"[3] కూడా చెప్పబడింది. *Vine's Expository Dictionary of New Testament Words* ప్రకారం "కలహము, వివాదము" మరియు "విరోధభావాన్ని వ్యక్తపరచడం" అని భావం.

గనుక, "కలహము" అంటే, విరోధంతో కూడిన యుద్ధములు, తగవు అయ్యుండి, సంఘ సభ్యుల మధ్య విభజన, పొందికలేమి అనే స్థితిగా ప్రతిఫలిస్తుంది – అని మన భావం.

## కలహ నిర్వహణను గూర్చి ఎందుకు  నేర్చుకోవాలి?

కలహమనే సమస్యను పరిష్కరించడం  సంఘనాయకులకు ఎందుకు ప్రాముఖ్యం?

నాయకులు సంఘంలో కలహాన్ని జయించ నేర్చుకొని తీరాలి, మొదటిగా, ఎందుకంటే, విభజన లేక "కలహము" పాపం. శరీర కార్యాల్లో కలహమున్నట్టు గలతీ. 5:19–21 బోధించుతున్న దానితో పాటు, రోమా 1:29–31 కలహమును పాపముల జవాబుతో చేర్చి "నరహత్య," "కలహము"లనే వాటి మధ్య దీన్ని బిగించింది. దేవుడు ద్వేషించే ఆరింటిలో "అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడు" అనేది ఒకటిగా చూపబడింది (సామెతలు 6:19; RSV).

రెండవది, కలహము నివారింపబడకున్నట్టయితే, సంఘం అభివృద్ధి చెందేవీలుండదు. (1) అంతరంగ కలహాలయందు సభ్యులు నిమగ్నులై వెలుపటి వారికి సువార్త ప్రకటించ లేనంతగా తన సమయాన్ని బలాన్ని యిందులోనే ధారపోసే వీలుంటుంది. (2) రచ్చ చేసికొనే, గుద్దులాడుకునే సభ్యత్వాన్ని చూచి, వేరువిధంగా ఉంటే ప్రభువు నొద్దకు నడిపింపబడే జనులు, తిరిగిపోతారు. వారిలో మన బిడ్డలుకూడా చేరియుంటారు. వారిలో అనేకులు తిరిగిపోయిన కారణం వారు చూచేదంతా సంఘం యొక్క తగవులు ముక్కలు మాత్రమే. (3) తరచుగా, కలహానికి ప్రతిఫలంగా, సంఘము ముక్కలౌతుంది, లేక కొందరు సభ్యులు వెళ్లిపోతారు, లేదా కొందరు సభ్యులు నిలిచే ఉంటారుగాని వారు సంతోషంగా ఉండలేరు. ఇలా జరిగే పరిణామమైనా చివరికి సంఘాన్ని వెనుకకు నడిపిస్తుంది – మరింత చెడ్డదిగా చేస్తుంది–భవిష్యత్తులో ఎదుగుదలను అసాధ్యం చేస్తుంది.

మూడవది, కలహాలను జయించడంలో స్థానిక సంఘాలు  కష్టపడి పనిచేయాలి ఎందుకంటే, సంఘంలో ఎక్కువగా సహజంగా కన్పిస్తున్న సమస్య అదే. (1) అపొస్తలుల మధ్య కలహం రేగింది (మత్తయి 20:20–28). (2) కార్యగ్రంథంలో వర్ణించిన విధంగా ఆది సంఘంలో కలహం వెలసింది. అపొ. 6:1 ప్రకారం, "తమలోని విధవరాండ్రను చిన్నచూపు చూచిరని హెబ్రీయులమీద గ్రీకుభాష మాట్లాడు యాదులు సణుగసాగిరి." (అపొ. 15ను కూడా చూడు.) (3) కొరింథీ సంఘము కలహాలతో చీలిపోయింది (1 కొరింథీ. 1:11). (4) ప్రియమైన ఫిలిప్పీ సంఘంలో సహితం కలహం వచ్చింది; ఏక మనస్సు గలవారైయుండాలని

యిద్దరు స్త్రీలను బతిమాడవలసివచ్చింది (ఫిలిప్పీ. 4:2). (5) లేఖనాలు ప్రత్యక్షంగగాని పరోక్షంగగాని యితర పత్రికలలో ఆ విషయాన్ని ప్రస్తావించినందున (ఉదాహరణకు; రోమా 14:19). కలహమనేది ఎక్కువగా ఉండినట్టే కన్పిస్తుంది. (6) కలహంతో బాధింపబడని స్థానిక సంఘం మొత్తం మీద అరుదుగానే కన్పిస్తుంది.

## కలహం ఎలా ఓడింపబడుతుంది?

కలహాన్ని తగ్గించడంలో రెండు మెట్లు ప్రధానంగా అవసరం: నిరోధము, నివారణ – అనేవి.

### కలహాన్ని నిరోధించడం

అతిశ్రేష్ఠమైన నివారణ నిరోధమే. అధికమైన ఐక్యతను కలిగించేదైనా కలహాన్ని తక్కువ చేస్తుంది. ఈ క్రింద యివ్వబడిన ఆరు మార్గాలు సంఘ నాయకులకు సహాయపడవచ్చు.

బోధించుట, ఉపదేశించుటచేత, ఏ సమస్య తలెత్తకముందైనా, ఆదర్శంగా, ఆ అంశం మీద సంఘము బోధించబడుతూ, ఉపదేశింపబడుతూ ఉండాలి. తన ప్రజలందరు ఏకమైయుండాలని ప్రభువు కోరుకున్నట్టు సంఘ సభ్యులు గ్రహించవలసిన అవసరం ఉంది (యోహాను 17:20, 21) మరియు ఆత్మకలిగించు ఐక్యతను కాపాడు కొనుటయందు వారు శ్రద్ధ కలిగియుండాలి (ఎఫెసీ. 4:3). చీలికలను కలిగించే పాపాన్ని దేవుడు ద్వేషించుతున్న విషయాన్ని వారు తెలిసికోవలసిన అవసరముంది (సామె. 6:19), మరియు మనం ఒకరినొకరం ప్రేమించుకొంటున్న దానిని బట్టి మనం ఆయన శిష్యులమైయున్నట్టు తెలియబడాలని క్రీస్తు ప్రభువు కోరుకున్నారు (యోహాను 13:34, 35). సామెతల ప్రకారం, జ్ఞానులు కలహంనుండి తొలగిపోతారని వారు నేర్చుకోవాలి:

> పగ కలహమును రేపును ప్రేమ దోషములన్నిటిని కప్పును (10:12).
>
> మూర్ఖుడు కలహము పుట్టించును కొండెగాడు మిత్ర భేదము చేయును (16:28).
>
> కలహారంభము నీటిగట్టున పుట్టు ఊట వివాదము అధికము కాకమునుపే దాని విడిచిపెట్టుము (17:14).
>
> బుద్ధిహీనుని పెదవులు కలహామునకు సిద్ధముగా నున్నని…(18:6).
>
> కలహమునకు దూరముగా నుండుట నరులకు ఘనత, మూర్ఖుడైన ప్రతివాదును పోరునే కోరును (20:3).
>
> పేరాశ గలవాడు కలహమును రేపును…(28:25).
>
> కోపిష్ఠుడు కలహమును రేపును ముంగోపి అధికమైన దుష్క్రియలు చేయును (29:22).
>
> పాలు తరచగా వెన్నపుట్టును, ముక్కుపిండగా రక్తము వచ్చును, కోపము రేపగా కలహము పుట్టును (30:33).

“వదరుబోతులును పరులజోలికి పోవువారికి” విరుద్ధంగా వారు హెచ్చరింపబడాలి (1 తిమోతి 5:13; రోమా 1:29 మరియు 2 కొరింథీ. 12:20లను చూడు). సమస్త ఉపదేశముకూడా ప్రేమతో చెప్పబడిన సత్యమైయుండాలి (ఎఫెసీ. 4:15).

*ఐక్యతను మోడల్‌గా చేయుట ద్వారా:* సంఘనాయకులు ఐక్యతకు మాదిరియై యుండాలి. పెద్దలు పరిచారకులు, సువార్తికులే ఐక్యతగా జీవింపలేక పోయినట్లయితే (కీర్తన. 133:1), మిగిలిన స్థానికసంఘమంతా అలా ఉండాలని వారు ఎలా ఎదురు చూడగలరు?

*జనులను ఒక చోటుకు చేర్చుట ద్వారా: ప్రేమతోకూడిన సహవాసంకలిగిన దానిగా నాయకులు స్థానిక సంఘాన్ని తీర్చిదిద్దాలి.* అంటే, అది ఒక కుటుంబమనే భావన, “సహోదరుడు” లేక “సహోదరి” అనే భావన వారిలో అందరికి కలగాలి. అయితే అది ఎలా సంభవిస్తుంది?

ప్రారంభంగా, క్రమంగా జరిగే ఆరాధన కార్యక్రమాల్లో మాత్రమేగాక, యితర సమయాల్లో అంటే: బైబిలు తరగతులు, పని దినాలు, ప్రత్యేకమైన కార్యక్రమాలు, మొదలైన వాటిలో కూడా క్రైస్తవులు కలిసియుండడానికి అవకాశాలు కల్పించాలి. అలాటి సమయాల్లో క్రైస్తవులు కూడివచ్చి ఒకరినొకరు మరి ఎక్కువగా తెలిసికొనడానికిని, ఒకరినొకరు మరి ఎక్కువగా ప్రేమించుకొనడానికిని ఉపయోగించుకునే అవకాశాలు వారు చూడాలి. ప్రత్యేకంగా ప్రాముఖ్యమైనది సంఘము కలిసి భోజనంచేసే అవకాశం. పరిశుద్ధులతో భోజనమైనా చేయకూడదనేది సహవాస బహిష్కరణ అయినప్పుడు (1 కొరింథీ. 5:11), సహవాసం చేయడానికి పరిశుద్ధులతో కలిసి భోజనం చేయడమనేది సమానంగా ప్రధానమయ్యిందే!

*సంఘంలో వెచ్చనైన ప్రేమతో కూడిన వాతావరణాన్ని కల్పించడం ద్వారా: అలాటి వాతావరణాన్ని పెంచాలంటే, ఆరాధన కార్యక్రమాలు ఉత్తేజపరచేవిగా ఉండునట్లు నాయకులు చేయగలగాలి.* ఆరాధనా కార్యక్రమాలు మందకోడిగాను, పాడడం ఉత్సాహరహితంగాను, ప్రసంగం పూర్తిగా ఆక్షేపించునదిగాను ఉన్నప్పుడు ప్రజలు నిరుత్సాహముచెంది – అటు దేవునికిగాని యిటు ఒకరితో ఒకరికిగాని సన్నిహితులు కానివారై – ఆరాధనకు ముందు ఎలాగో ఆరాధన తరువాత కూడా అలాగే ఉండి– విడిచివెళ్లే అవకాశముంది. మరోవైపు, ప్రేమతోకూడిన ఆరాధన కార్యక్రమాలు, ఉత్సాహకరమైన పాటలతోను, ఉత్తేజపరచే ప్రసంగంతోను ప్రజలను సన్నిహితులను చేసే అవకాశముంది. పైగా నాయకులు ప్రజలను తమ పేరునుబట్టి ఎరగడానికిని, సభ్యులలో ఒకరినొకరు పేరునుబట్టి ఎరగడానికిని ప్రయత్నించాలి. తాము అభినందనలను వ్యక్తపరచుతూ, అభినందనతోకూడిన, కృతజ్ఞతతో కూడిన వాతావరణాన్ని కల్పించాలి.

*అభిప్రాయాలలో వ్యత్యాసాన్ని ఉంచుకోనియ్యాలి:* అభిప్రాయాల విషయంలో భేదాలు ఉంచుకొనడానికి అనుకూలమైన సహవాసాన్ని పెంపొందించడం సంఘ నాయకుల యొక్క గురియైయుండడం అవసరం. ప్రశ్నలన్నిటి మీద ఒకే విధమైన పరిస్థితి కావాలని బలవంతం చేయజూడడం సమాధానంకంటే కలహాన్నే వెదకినట్లౌతోంది.

*“బట్టబయలైన” నాయకత్వపు విధానాన్ని అనుసరించడం ద్వారా:* వారి ప్లాన్లు, వారి అక్కరలను నాయకులు బట్టబయలు చేస్తూ, వారి దృష్టికి తేబడిన విషయాలను గూర్చి సభ్యులతో తరచుగా మాట్లాడడం, సలహాలు, సహాయం అందరి యొద్దనుండి కోరడానికి వారు దాన్ని

స్వీకరించినప్పుడు దాన్ని ఆహ్వానించడానికి తెరువబడిన నాయకత్వం ఉండాలి. ఇతరులతో సంప్రదింపులు జరిపిన తరువాతనే, నిర్ణయాలు మెజారిటీ ఓటును బట్టిగాక ఏక గ్రీవంగానే నిర్ణయాలు జరిగేలా వారు చూడాలి. మైనారిటి యొక్క నియంతత్వం లేకుండడం కూడా నాయకులకు అవసరమే – అంటే, సంఘాన్ని ఒక మనిషి లేక ఓ చిన్న గుంపు నడిపించుతూ, యితరులు చెప్పే ఏ సలహానైనా త్రోసిపుచ్చడం శ్రేయస్కరం కాదు. అలా జరుగకుండ ఉండడానికిగాను, ఈ క్రింద చెప్పిన దానివంటిదేదో చెప్పబడవచ్చు: "సంఘంలోని ప్రతి సభ్యుని మేము గౌరవిస్తున్నాం. మేము నిజంగానే మీ అభిప్రాయాన్ని వినగోరుతున్నాం. మేము మీ మాట విన్న తరువాత, వేరొక మార్గము శ్రేష్ఠమైనట్టు కన్పించి, సభ్యులతో అనేకులు దానిని అంగీకరించినట్టయితే, మేము మీ సలహాను అంగీకరింపకపోవచ్చు. అది అలాగైనప్పుడు, వ్యక్తిగతంగా మీరు దాన్ని తీసికోరని, మీరు మాతో కలిసి పని చేస్తారని, సహాయపడతారని, అత్యధికమైన మేలు కలిగేలా మాతో కలిసి ప్రార్థిస్తారని మేమునిరీక్షిస్తున్నాం. మీరు మాకు కావాలి."

## కలహమునకు నివారణ

దాన్ని దూరపరచాలని మనం ఎంతగా ప్రసంగం చేసినా, స్థానిక సంఘంలో కలహం తలెత్తే అవకాశం ఎక్కువగానే ఉంటుంది. అప్పుడు ఏమి చేయాలి?

సమస్య గుర్తించబడాలి, అది తీర్చబడాలి. అపొ. 6లో, సంఘర్షణ ఏదిశగా మారుతుందో చూడాలని సంఘనాయకులు వేచియుండలేదు సరిగదా, సమస్యను రేపినవారు కలహప్రియులు గనుక వారి ఫిర్యాదును వినడంలో అర్థంలేదని ఊహించినవారు కూడా కారు. సణుగులును గూర్చి వారు బోధించిన వారో లేక సంఘమంతటిని సంప్రదింపకుండ తమ సొంత పరిష్కారాన్ని జరిగించినవారో కారు. వారు సమస్యను తీర్చారు. అలాగే, అనంగీకారాలను నేడునూ తీర్చవలసియుంది. ఏకమనస్సుగలవారై యుండుడని పౌలు యూవొదయను, సుంటుకేను బతిమాలినట్టు (ఫిలిప్పీ. 4:2), ఏకీభవింపకుండ ఉన్న సహోదరులు అంగీకారానికి వచ్చేలా, సంఘ నాయకులు కృషిచేయాలి. ఎలాగు?

*తొలిగా, అంగీకారంలేని వారికి అంగీకారాన్ని కుదర్చడానికిగాను, లేదా అంగీకారం లేకుండడానికి వారు అంగీకరించేలాగైనా చేయడానికి వారిని రహస్యంగా కూడ్చ సంఘ* నాయకులు కృషి చేయాలి. ఏ విషయం పై వారు విడబడియున్నారో దాన్ని పరిష్కరించడంలో సహాయపడడానికి ఉభయ పక్షాలను ఒక చోట కూర్చి సమాధానపరచు వారి పాత్రను వారు వహించవచ్చు. ఆ ప్రశ్నపై వివాదమున్న వారు అంగీకరించినట్లయితే, సమస్య పరిష్కారమైనట్టే, ఆ విషయం విశ్వాసానికి సంబంధించింది కానట్టు ఆ ఉభయులు అంగీకరించియున్నట్టయితే, వారు అంగీకరించకుండడానికి అంగీకారం కుదుర్చుకోవచ్చు[4] "(agree to disagree)." అది విశ్వాసానికి సంబంధించిందని వారిలో ఏ ఒక్కరు నమ్మినా, సమస్య పరిష్కారం కాలేదన్న మాటే. అది విశ్వాసానికి సంబంధించిన సంగతి కాదని ఉభయపక్షాలు అంగీకరించ దానికి యిష్టపడినా, అది అంగీకరింపలేని ప్రాముఖ్యమైనదై యున్నట్టు వారు భావింపవచ్చు. సువార్తికుని పెట్టుకోవాలా లేక తీసివేయాలా లేక తమ (చర్చి) బిల్డింగును మత సంబంధంకాని పనులకు ఉపయోగించవచ్చా లేదా అనే విషయం ఉభయపక్షాలు ఏకీభవింపలేనంత ప్రాముఖ్యంగా

వారికి కన్పించవచ్చు.

*రెండవదిగా, సంఘర్షణలో ఉన్నవారు నేరుగా ఒక తీర్మానానికి చేరుకో లేకపోయిన* ట్టయితే, సమస్యను పరిష్కరించుకొనడానికి గాను సంఘ నాయకులు ఆ విషయంలో బహిరంగ చర్చకు అవకాశాన్ని కుదిరించవచ్చు. వాస్తవంగా, ఆ విషయం ఎక్కువ తర్కాన్ని కలిగించినట్టయితే, ఒకటికంటే ఎక్కువ మీటింగులను ఏర్పరచవచ్చు. ఆ మీటింగు (లేక మీటింగ్స్) నిర్దిష్టమైన దిక్చూపుల ననుసరించి నడిపించాలి: ఈ క్రిందివి వాటిలో చేర్చవచ్చు.

(1) *దేవుని మార్గ దర్శకత్వాన్ని వెదకు.* ఈ విధానంలో ప్రార్థన ఒక భాగమై యుండాలి. మనము ఎడతెగక ప్రార్థన చేయవలసియున్నట్టయితే (1 థెస్స. 5:17; లూకా 18:1; రోమా 12:12; కొలస్సీ. 4:2), మనలను విభజించే సమస్యలను పరిష్కరించు కొనడానికి కూడినప్పుడు, మనం, ప్రార్థించాలి. సమాధానానికి ఐక్యతకు చేయబడే మన ప్రార్థనలకు జవాబు వస్తుందని నిరీక్షించాలి (మత్తయి 7:7, 8; 1 యోహాను 5:14, 15).

(2) *వ్యక్తులమీద కాదు, సమస్యలమీద కేంద్రీకరించు.* పరిష్కరించవలసిన ప్రశ్నలమీద మొగ్గు చూపాలేగాని వ్యక్తులమీద కాదు. వితర్కములను పరిష్కరించే శ్రేష్ఠమైన విధానం సంఘం ఎదుర్కొనే సవ్వాలును లేదా సమస్యలను పరిష్కరించడమే. “నాకు” వ్యతిరేకంగా “నీవు” – అనే వ్యక్తిగతమైన వ్యాఖ్యాలకు సంబంధించినట్టు కాక, చర్చలను వ్యక్తులకు సంబంధిచనివిగా ఉండేలా నాయకులు ఏర్పాటు చేయాలి. “సంఘం ఎదుర్కొంటున్న పరిస్థితి యిలావుంది. ఇక్కడ సమస్యలున్నాయి. సాధ్యమైన పరిష్కరాలేవి, అందు అతి శ్రేష్ఠమైన పరిష్కారమేది?” అని సమస్య ముందుపెట్టబడాలి.

(3) *శతృత్వాన్ని జయించు.* సమస్యలను పరిష్కరించకముందే సమస్యలకు రంగులువేసే వ్యక్తిగతమైన వైషమ్యాన్ని లేక శతృత్వాన్ని కుదర్చాలి. ఉదాహరణకు, తనకు వ్యతిరేకంగా ఉన్న వాని మీద సంఘ నాయకునికి విరోధభావమున్నట్టయితే, సమస్యలను “నిష్పక్షపాత” బుద్ధితో చూడగలుగునట్లు తనలో ఉన్న తలంపులను తన ఎదుటివాని యొద్ద ఒప్పుకొని వాటిని జయించుటకు అవసరమైనదేదో దాన్ని జరిగించాలి. ఎదుటి వాని మీదనున్న శతృత్వాలు తొలగిపోవాలంటే అతనితో స్నేహం కుదుర్చుకోవాలన్న విషయంలో ఒక వేళ అతనికి జ్ఞాపకం రావచ్చుకూడా.

(4) *నిష్పక్షపాతంగా ఉండడం అవసరం.* ప్రతివానికి మాట్లాడే అవకాశం ఉండాలి. కేవలం ఒక్కసారి కేవలం ఒక్కడు మాత్రమే మాట్లాడే వీలుంటుంది. చర్చను ఏ ఒక్కడు చెలాయించ కూడదు; మాట్లాడే ప్రతివానికి ఒకే కాల కొల పరిమాణముండాలి.

(5) *క్రీస్తువంటి స్వభావాన్ని కనుపరచు.* ప్రతి ఒక్కడు క్రైస్తవ విధానంలో ప్రవర్తించేలా ప్రోత్సహింపబడాలి. కేకలు వేయకూడదు, వ్యక్తిగత దూషణలు చేయకూడదు, భయపెట్టడానికి చోటియ్య కూడదు.

(6) *దాపరికం లేకుండేలా ఏర్పాటుగావించు.* అతని భావాలు అంగీకరింపక పోయినప్పటికిని వ్యక్తిగాతాను హేళనచేయబడకుండేలా, నిరాకరింపబడకుండేలా ఇవ్వబడిన హద్దులలో, తన మనస్సులో ఉన్నదేదో ఎవడైనా చెప్పుకొనేలా వదలి వేయాలి. అనేక సంఘటనల్లో, స్థానిక సంఘంలో అనేకులకు భిన్నంగా ఉన్న అభిప్రాయాలను చెప్పుకో గలగడానికి యిచ్చిన అనుమతినిబట్టే, జనులకు సంతృప్తిని కలిగిస్తుంది.

(7) *భావాలను, వాస్తవాలను ఆలోచించు.* చర్చలో దిగినవారందరు (వ్యక్తపరచబడిన) భావాలను ఉద్వేగాలను అభినందించవలసినవారై యుంటారు. ఒకని అభిప్రాయాలు తన ఫీలింగ్స్ మీదనేగాని వాస్తవాలమీద ఆనుకొని యుండలేదని వాటిని కొట్టివేయడం సులభమే. అయినప్పటికిని, ఫీలింగ్స్ వాస్తవాలే. ఆయా సంగతుల విషయంలో జనులు ఫీలయ్యే విధానం వాస్తవమని ఆలోచించాలి. వాస్తవాలన్నీ, లేక "తర్కమంతా" ఒక దిక్కును, సూచింపవచ్చు, అయితే, సభ్యులలో మెజారిటీ యొక్క ఫీలింగ్స్ వాస్తవాలకు సమంగా తూగవచ్చు.

(8) *కాల పరిమితి కలిగియుండు.* చర్చకు సంబంధించిన ఒక కాల పరిమితి ఏర్పాటు చేయాలి. మరియు లేక ఈ మీటింగుకు ఎవరినో ఒకరిని బాధ్యునిగా నియమించవచ్చు. ఈ నాయకుడు తటస్థ విధానాన్ని అనుసరించేవాడై యుండాలి; యితని పని ఏమంటే, అన్ని పక్షాలు నిష్పక్షపాతంగా వినిపించబడాలి, మరియు చర్చ కట్టుదిట్టమైన ముగింపు వైపుకు సాగేలా చూడాలి. చెప్పబడిందంతా చెప్పబడిన పిమ్మట సాధించగలిగింది ఏదీ కన్పించనప్పుడు ఆ మీటింగును ముగించే అధికారం అతనికి అప్పగింపబడాలి.

(9) *రాజీపడే యిష్టాన్ని కనుపరచు.* చర్చలో పాల్గొన్న వారు రాజీపడడం ఎల్లప్పుడు తప్పై యుండదు. కొన్ని సార్లైతే; విధానాలకు సంబంధించిన ప్రశ్నపై ఏకాభిప్రాయాన్ని సాధించడానికిగాను, (పరిశుద్ధులకు ఒక్కసారి అప్పగింపబడిన విశ్వాసానికి సంబంధించి కాదు సుమీ), సంఘ నాయకులు రాజీపడవలసి యుంటుంది లేదా చేయాలని చెప్పుకొన్న కార్యక్రమాన్ని మరో విధంగా చేసికోవాలి.

(10) *ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయానికి చేరుకో.* నిర్ణయాలు మాత్రం ఏకాభిప్రాయంతో చేయాలేగాని, మెజారిటీ ఓటుతో కాదు.

*Leadership in Christian Ministry*లో James Means ఈలాటి సమస్యలను కుదర్చడానికి, అపొ. 15ను నిర్ణయాలు చేయడానికి ఉదాహరణగా ఉపయోగించి, నిర్ణయాలు తీసికొనడంలో నేటి క్రైస్తవ నాయకులు అనుసరించవలసిన వైఖరిని వేరు విధమైన మోడల్లో సూచించాడు. ఆ సందర్భంలో ఏమి జరిగిందో దాన్ని గూర్చి అతడు యిలా అన్నాడు.

> ఆది సంఘం యొక్క విధానం మంచి మోడల్ అని మనము తలంచినట్టయితే, నేటి సంఘానికి ఈ తీర్మాణాలు వర్తిస్తాయి:
>
> a. ఆసక్తిగల పార్టీలన్నీటితో సంఘమంతటికి సంబంధించిన మేజర్ పాలసీ నిర్ణయాలు బహిరంగపు చర్చలో జరగాలి. అలాటి మీటింగుల్లో నాయకులు ప్రిసైడ్ చేయాలి, చర్చలో పాల్గొనాలి, వ్యతిరేకతను జరగనివ్వాలి, శాస్త్రీయమైన తర్కంతోను, వాస్తవాలతోను, నిష్కపటమైన ఉద్వేగంతోను, యిన్ఫ్లూయన్స్ చేసి; సాధారణంగానే సంఘాన్ని ఒక తీర్మానానికి నడిపించాలి. అధికారాన్ని కనుపరచే పద్ధతులను, వివాదాన్ని పరిమితి చేయడాన్ని, లేదా వివాదాస్పదమైన, ఉద్వేగంతో మండిపడే సమస్యల విషయంలో ఏక పక్షమునకేర్పడే తీర్మానాలను గాని వారు చేయకుండ ఉండాలి. ఏకాభిప్రాయం కుదిరే వరకు నాయకులు సమయాన్ని యివ్వాలి.
>
> b. దేవుని యొక్క దీవెనను నడిపింపును కోరుతూ, తన మేజర్ తీర్మానాలు చేసికొనడానికి గాను సంఘం ఎక్కువ సమయాన్ని ప్రార్థనలో గడపాలి....
>
> c. దేవుని కోర్కె ఏమైయుందో అనే రహస్యం కొరకు దానికి సంబంధించిన లేఖన భాగాలన్నిటిని పరీక్షించాలి. లేఖన గ్రహింపులో శ్రేష్ఠమైన తర్ఫీదు పొందిన సంఘపెద్దలు

ఆ సందర్భానికి సంబంధించిన లేఖన భాగాలన్నిటిని తీసికొని వచ్చే పనిని జరిగించాలి. వివాదాస్పదమైన నిర్ణయాలన్నింటికి లేఖనం ఉత్తరవు యివ్వక పోగా, సాధారణంగా వర్తించే సూత్రాలు ఉంటాయి.[5]

మూడవది, కొన్నిసార్లు సహోదరులు తమ వేరైన మార్గాల్లో వెళ్లి ప్రభువు కొరకు నమ్మకంగా పని చేయడంలో మొత్తం మీద సంఘం యొక్క ఐక్యత కార్యం నెరవేర్చబడుతుంది. అపొ. 15:36-41లో దాఖలు చేయబడియున్నట్టు పౌలు, బర్నబాల విషయం దీనిని సూచిస్తుంది. మొదటి సువార్త ప్రయాణంలో స్థాపింపబడిన స్థానిక సంఘాలను తిరిగి దర్శించడానికి వెళ్లేలా పౌలు బర్నబాతో ప్రస్తావించుతాడు. బర్నబా దానికి అంగీకరించాడు, కాని వారితో కూడా తన బంధువైయున్న (కొలస్సీ. 4:10), మార్కును తన వెంట తీసికొని వెళ్లుదామని బర్నబా అంటాడు. అయితే, ఆ మార్కు వారితో కూడా వెళ్లిన మొదటి సువార్త ప్రయాణంలో నుండి తిరిగి వెళ్లాడు (అపొ. 13:13), అలా తొలిగిపోయినందున, పౌలు దానిని అతనిపై తప్పుగా భావించి, మార్కును వెంటబెట్టుకొని వెళ్లడానికి యిష్టపడలేదు. అందుమూలముగా, రేగింది వాదముకాదు, కాని, వారిలో "తీవ్రమైన వాదము" పౌలు బర్నబాల మధ్య కలిగింది (అపొ. 15:39). మొదటి సువార్త ప్రయాణంలో సందర్శించిన కుప్ర అను దీవికి ఓడ ఎక్కి బర్నబా, మార్కులు వెళ్లారు (అపొ. 13:4-12). అది బర్నబాయొక్క స్వస్థలం (అపొ. 4:36, 37). పౌలైతే సీలను జతచేసికొని భూమార్గాన, చిన్న ఆసియాలో స్థాపింపబడిన సంఘాలను కిలికియ గుండ (అతని స్వస్థలం, అపొ. 22:3) మార్గంలోవెళ్లాడు (అపొ. 15:40, 41).

వారిలో ఏ ఒక్కడు కూడా పాపము చేయకుండ క్రైస్తవ స్వాతంత్ర్యం విషయంలో నమ్మకమైన సహోదరులు అభిప్రాయభేదం కలిగియుండ వచ్చునని పౌలు బర్నబాలనుండి మనం నేర్చు కొనవచ్చు. ఈ విషయాలలో క్రైస్తవులు అనంగీకారంగా ఉండనంగీకరింప వచ్చు, అయితే, ఈ భేదాభిప్రాయాలు కొన్ని సార్లైతే తీవ్రంగా ఉంటాయి. కలిసి పని చేయడానికి అలాటివి అసాధ్యం చేస్తాయి. అలా జరిగినప్పుడు, సహోదరులకున్న శ్రేష్ఠమైన పరిష్కారమేమంటే, విడివిడిగా పని చేయడమే. వారు ఒకరినుండి ఒకరు విడిపోవడం, సంఘం మొత్తం మీద ఎక్కువైన శాంతిని లేక నెమ్మదిని అనుభవించుతోంది. దేవుని కృపా ఏర్పాటులో, దీర్ఘకాలమందు కలుగనైయున్న మేలు అధికమౌతుంది. అపొ. 15లోని సంఘటన యొక్క ఫలితంగా యిద్దరు ముగ్గురు కంటే, నలుగురు జనులు సువార్త ప్రయాణాల్లో ప్రవేశించారు; వారు కేవలం ఒక స్థలానికి కాకుండ రెండు స్థలాలకు వెళ్లారు. దాదాపు రెండంతల మేలు జరిగిందన్నమాటే! ఏది యెట్లున్నా, ప్రతిదీ "మేలు కలుగుటకే సమకూడి జరుగుతున్నట్టయితే" (రోమా 8:28), అందులో దిగిన మనుష్యులకు మంచి స్వభావం ఉండాలి. ఈ అనుభవాన్నిబట్టి బర్నబాను గూర్చి పౌలు తక్కువగా ఎంతమాత్రమును తలంచలేదు సరిగదా, అతని యెడలగాని మార్కు యెడలగాని పౌలు ఏమాత్రము పగ పెట్టుకొనలేదు మొదట తన వెంట తీసికొని వెళ్ల ఎవనిని నిరాకరించాడో వానిని గూర్చియే తన జీవితపు చివరి భాగంలో, సగౌరవంగాను, ప్రేమతోను పలికాడు (కొలస్సీ. 4:10; 2 తిమోతి. 4:11).

## ముగింపు

కలహం విషయంలో సంఘ నాయకుల యొక్క గురి సమాధానాన్ని ప్రేమించడం, సాధ్యమైనంతమట్టుకు సమస్త మనుష్యులతో సమాధానంగా జీవించడమే (రోమా 12:18).

సమాధానాన్ని ప్రేమించే ఒక మనిషి యొక్క ఉదాహరణగా అబ్రాహాము నిలిచాడు. అబ్రాహాము అతని సహోదరుని కుమారుడైన లోతును గొర్రెలు, గొడ్ల మందలతో ఆశీర్వదింప బడ్డారు (ఆది. 13:2, 5). వారు కొంత కాలం కలిసి జీవించి, పయనించిన తరువాత, "వారు కలిసి నివసించుటకు ఆ ప్రదేశము చాలక పోయెను; ఎందుకనగా వారి ఆస్తి వారు కలిసి నివసించలేనంత విస్తారమైయుండెను. అప్పుడు అబ్రాహాము పశువుల కాపరులకును లోతు పశువుల కాపరులకును కలహాము పుట్టెను" (ఆది. 13:6, 7a; RSV). చేయగలిగినది ఏముంది? ఆ ప్రాంతము తనకు కావాలని కోరి అబ్రాహాము లోతును వెళ్లమని యుండవచ్చు. దానికి బదులు, స్థలాన్ని కోరుకొనడంలో అతడు లోతుకే అవకాశమిచ్చాడు:

> కాబట్టి అబ్రాము – మనము బంధువులము గనుక నాకు నీకును, నా పశువుల కాపరులకు నీ పశువుల కాపరులకు కలహముండకూడదు. ఈ దేశమంతయు నీ యెదుట నున్నదిగదా, దయచేసి నన్ను విడిచి వేరుగానుండుము. నీవు ఎడమ తట్టుకు వెళ్లినయెడల నేను కుడితట్టుకును, నీవు కుడితట్టుకు వెళ్లినయెడల నేను యెడమ తట్టునకును వెళ్లుదునని లోతుతో చెప్పగా … (ఆది. 13:8, 9; KJV).

మనకు మిగిలిన కథ తెలుసు. లోతు తన గుడారమును సొదొమవైపు వేసికొన్నాడు (ఆది. 13:12; KJV). కడకు తనకును తన కుటుంబానికిని, విపత్కరమైన ఫలితాలు కలిగాయి. దానికి భిన్నంగా, తన స్వదేశమునుండి తన్ను పిలిచిన దేవుని యొద్దనుండి అబ్రాహాము నూతనమైన వాగ్దానాలను పొందాడు (ఆది. 13:14–17).

సమాధానం కొరకు మనం ఏ వెలను చెల్లింప నిష్టపడుతున్నాం? "ఏ వెలతోనైనా సమాధానం"– సిద్ధాంత పరమైన పవిత్రతను పోగొట్టుకొనునంతగా సమాధానమా? –అది టూ మచ్. అయినా, కుటుంబంలో సమాధానం నెలకొనునట్టు అబ్రాహాము చెల్లించిన వెల మనము చెల్లించవలసి యుంటాం. "మనమధ్య కలహముండ కూడదు. నీ కోర్కెను నీవు కోరుకోవచ్చు, నీ మార్గాన నీవు వెళ్లవచ్చు, మనం సమాధానంగా ఉండేలా, మనము సహోదరులము గదా" అని చెప్పడానికి మనం నేర్చుకోవాలి.

---

సూచన

[1]*The World Book Encyclopedia Dictionary*, s.v. "Strife." [2]*Webster's New Collegiate Dictionary*, s.v. "Strife." [3]ఈ మాట కనబడే యితర స్థలాలు రోమా. 1:29; 13:13; 1 కొరింథీ. 1:11; 3:3; 2 కొరింథీ. 12:20; ఫిలిప్పీ. 1:15; 1 తిమోతి 4:6; తీతు 3:9. [4]"సలహాల కొరకు" "సిద్ధాంతపరమైన సమస్యలు" అనే పాఠాన్ని చూడు, అందులో ప్రత్యేకించి రోమా 14 మీద చర్చను గమనించు. [5]James E. Means, *Leadership in Christian Ministry* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 192–93.